క్లుప్తంగా

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

వలిగొండ : మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దని ఎస్సై యుగంధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమలో ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ ప్రసాద్, డా. పరుశరాములు, గణేష్, హనీఫ్, వెంకటాచారి, మురళి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

22న జిల్లా సదస్సు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఈ నెల 22న వికలాంగుల జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని జగ్జీవన్‌రామ్ భవన్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సదస్సుకు వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, నాయకులు మంద శంకర్ మాదిగ,ఎ ఇటుకల దేవేందర్ మాదిగ, రవివర్ధన్, బోయ లింగ స్వామి పాల్గొన్నారు.

అమ్మ పేరుతో మొక్క నాటుదాం



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

బొమ్మలరామారం: ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని హెచ్‌ఎం పడిగిపల్లి నిర్మలజ్యోతి అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం 'ఒక మొక్క ..అమ్మ పేరు మీద'అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీలత, ఎస్. శ్రీనివాస్, రాజ్ కుమార్, రాజ, స్వామి మంజుల, శ్రీశైలం, విద్యార్థుల తల్లులు మద్దె లత,రాచకొండ ,అనిత, చంద్రకళ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న సీఐ కృష్ణ, పోలీస్ సిబ్బంది

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాన్‌సింగ్ కుటుంబాన్ని బుధవారం యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ కృష్ణ, పోలీస్ సిబ్బంది పరామర్శించారు. అనంతరం రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, సిబ్బంది అశోక్, శ్రీధర్, కోటి, సలీం, అబ్దుల్ కలాం, హనుమంతు, కిషోర్, రాజాగౌడ్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కాశవాడకు చెందిన షేక్ నాగుల్ మీరా ఇటీవల మృతి చెందారు. బూడిద అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ బూడిద ప్రవీణ్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఆయన వెంట కాలనీ పెద్దలు షేక్ సయ్యద్, షేక్ చాంద్ సాబ్, షేక్ ఇమామ్, షేక్‌వలి, షేక్ జాఫర్, జంగ సురేష్, వాసం మహేందర్, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

గుండాల : వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలని ఎంపీడీఓ పి.దేవేందర్ రావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంఎస్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో హిమ్మాన్యుయల్, హౌసింగ్ ఏఈ కావ్యశ్రీ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

బొమ్మలరామారం : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వినోద్ నాయక్, చిమ్ముల రవీందర్ రెడ్డి, బాల్‌రాజు, సాయి కుమార్,ప్రవీణ్ రెడ్డి, ఎల్లా గౌడ్, గణేష్, మోహన్,డాక్టర్ పాండు పాల్గొన్నారు.

బీఎల్ఓలకు శిక్షణ

ఆలేరు: ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఓటరు జాబితా సవరణలపై బీఎల్ఓలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్లు అశోక్, ప్రదీప్, డీఎల్ఎంటీలు దూడల వెంకటేష్, హరినాథ్, ఉదయ్, దినేష్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె సంపూర్ణం

- దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు
- కేంద్రం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలని డిమాండ్



భువనగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు



రామన్నపేట : ర్యాలీలో పాల్గొన్న చెరుపల్లి సీతారాములు, నాయకులు

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మె ప్రశాంతం ముగిసింది. సమ్మెలో భాగంగా కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రిన్స్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచకొండ జనార్దన్, హెచ్.ఎం.ఎస్ జిల్లా నాయకులు తీగల మధు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు రామకుమారి నాయకులు సామల శోభన్ బాబు, గనబోయిన వెంకటేష్, బట్టు రామచంద్రయ్య, కాశపాక మహేష్, అరుణ పల్లెర్ల అంజయ్య, కృష్ణ, వెంకటేష్, అడువయ్య, సహదేవ్, కొమరయ్య, రంజిత్, రమేష్, సామి సత్తయ్య,లక్ష్మయ్య పాల్గొన్నారు.

భువనగిరి : దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా మండలంలోని చీమలకొండూరు, పెంచికల్‌పహాడ్, నందనం గ్రామాల్లో బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎల్లయ్య, యాదగిరి, ఆంజనేయులు, శ్రావణి, మల్లేష్, సిద్దిరాజు పాల్గొన్నారు.

నూతన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికలోకం ఉద్యమించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం రామన్నపేటలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గొరిగె సోములు, వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, ఆనంద్, కందుల హన్మంతు, గాదె నరేందర్, బాలరాజు, ఉపేందర్, నాగేష్, బాబురావు, భిక్షం పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తే సహించం

చౌటుప్పల్ : పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించబోమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.శ్రీనివాస్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బాగంగా బుధవారం పట్టణ కేంద్రంలో వామపక్ష పార్టీలతో పాటు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, పల్లె శేఖర్‌రెడ్డి, గోశిక కరుణాకర్, ఎండీ పాష, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, పిల్లి శంకర్, బండారు నర్సింహ్మా, శంకరయ్య, రాగీరు కిష్టయ్య, శ్రీను పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఉద్యోగుల నిరసన

ట్రాన్స్‌కో ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈ మల్లికార్జున్, ఉద్యోగులు గంగుల సోమేశ్వర్‌రెడ్డి, బోయ మల్లేష్, విజయ్‌కుమార్, తిరుమలయ్య, షకీల్‌బేగ్, సురేందర్‌రెడ్డి, టంగుటూరి అశోక్, అక్బర్, సంతోష్‌రెడ్డి, సత్యనారాయణ, మిస్బావుద్దీన్, సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ఆలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ కార్మిక సంఘాల నాయకులు

ఆలేరు : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఆలేరు పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రం నుంచి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జయరాములు, చెక్క వెంకటేష్, ఇక్బాల్, సుదర్శన్, రమేష్, అనిల్, ఉప్పలయ్య, వెంకటేష్, సోమయ్య, బాలరాజు, శ్రీను,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పట్టణ కేంద్రంలో సీఐటీయూ, వ్యవసాయకార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట రాంచంద్రారెడ్డి, నాయకులు ప్రసాదం విష్ణు, పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, దుబ్బాక జగన్, వడ్డేపల్లి యాదగిరి, బాబు, శంకర్, స్వామి, వసంత, పారిజాత, వెంకటమ్మ, అంజమ్మ, శోభ, కవిత పాల్గొన్నారు.

మోత్కూరు : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, అంజయ్య, నర్సయ్య, రవి, బుషిపాక నర్సింహ, మల్లేష్, యాదగిరి, వెంకటేశ్వర్లు, తిరుపతిరెడ్డి, కన్నయ్య, వీరస్వామి, లక్ష్మీనర్సయ్య, బొల్లు యాదగిరి, సామ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, పైళ్ల యాదిరెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పట్టణ కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, హెచ్ఎంఎస్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, రేగు బాలనర్సయ్య, బరిగే నర్సింహులు, రాజిరెడ్డి, బీజాడీ కుమార్, సుబ్బూరు సత్యనారాయణ, పుప్పాల గణేష్, ఉమా, సునిత, షరీఫ్, యాదప్ప, బరిగే నర్సింహులు, మహేందర్, స్వామి, బంగారు, చెక్క రమేష్, సంపత్, శ్రీశైలం పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : రాస్తారోకో చేస్తున్న వ్యవసాయకార్మిక సంఘాల నాయకులు

వలిగొండ : దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాల్ రాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, సలిగంజి వీర స్వామి, తుర్కపెల్లి సురేందర్, ఎలగందుల అంజయ్య, పైళ్ల గణపతి రెడ్డి, ఈర్లపెల్లి ముత్యాలు, సత్తిరెడ్డి, మెరుగు వెంకటేశం, ఆంజనేయులు పాల్గొన్నారు.

గుండాల : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో వామపక్ష పార్టీల నాయకులు రాస్తారోకో చేశారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అనంతుల రామచంద్రయ్య, మద్దెపురం రాజు, ఎం.సత్యనారాయణ, సీమోన్, పరశురాములు, బత్తిని భిక్షం, స్వామి, శ్రీశైలం, తూనం యాదయ్య, మహేష్ తదితరులు పాల్గన్నారు.

మోటకొండూర్: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో సీపీఐ, సీపీఐ(ఎంఎల్), ఏఐటీయూసీ ఆధ్వర్యం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బొలగాని సత్యనారాయణ, మాణిక్యం, బీరకాయల మల్లేష్, ఆలేటి బాలరాజు, కొల్లూరి మల్లేష్, బోళ్ల శ్రీను, బొలగాని అశోక్, జివిలికపల్లి పాండు, మధు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, తూటీ వెంకటేశం, గడ్డమీది నరసింహ,అవుల కలమ్మ పాల్గొన్నారు.

రాజాపేట : నూతన లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, అంగన్‌వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బూర్గ స్వప్న అన్నారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు, హమాలీ సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్: ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు



చౌటుప్పల్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

బీబీనగర్: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి పోచంపల్లి చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, నాయకులు గాడి శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, భిక్షపతి, సుబ్బారెడ్డి, పాండు, ఈశ్వర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చేడే చంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యుడు ఉప్పుల శాంతి కుమార్, నాయకులు చెడిపల్లి రవీదర్, సుధాకర్, తరణ్, వంశీ, అమృత, సరిత, మహాలక్ష్మి, దుర్గమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో వామ పక్ష పార్టీలు, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు భిక్షం, వెంకటేశం పాల్గొన్నారు.

బొమ్మలరామారం : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని గుడిబావి చౌరస్తా వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు ర్యాకల శ్రీశైలం, అన్నెమైన వెంకటేష్, బాల్‌రాజ్, మణెమ్మ, నాగమణి, ప్రమీల,మంజుల రేణు, సుజాత,భారతమ్మ, మల్లేష్, జ్యోతి,మమత, శ్రీలత, భవాని, సబిత, ఉమారాణి, గోవిందమ్మ,రాజు, రాములు, బుచ్చిరెడ్డి, చిట్టి, సంతోష్, రాజప్ప పాల్గొన్నారు.



రాజాపేట : కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న ఐసీడీఎస్ సిబ్బంది



మోత్కూరు : ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు



యాదగిరిగుట్టలో..

తక్కువ ధరకు సిమెంట్



మానాయికుంటలో సిమెంట్ బస్తాలు దిగుమతి చేయిస్తున్న అధికారులు

అడ్డగూడూరు: ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన అడ్డగూడూరు మండలంలోని మానాయికుంటలో లబ్ధిదారుడు బోడ చంద్రయ్య ఇంటి నిర్మాణానికి భువనగిరి ఆర్డీఓ తక్కువ రేటుకు సిమెంట్ బస్తాలు పంపించారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి మానాయికుంటలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనకు వెళ్లారు. అడ్డగూడూర్‌కు సిమెంట్ డీలర్ బస్తా రూ.350 అమ్ముతున్నారని లబ్ధిదారుడు బోడ చంద్రయ్య ఫిర్యాదు చేశాడు. స్పందించిన ఆర్డీఓ భువనగిరిలోని డీలర్లతో మాట్లాడి బస్తా రూ.275 చొప్పున బుధవారం మానాయికుంటలోని లబ్ధిదారులకు సరఫరా చేయించారు. దీంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆర్డీఓకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేష గిరిరావు, ఆర్ఐ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బోడ చంద్రయ్య, బోడ గంగయ్య, ఉడుగు మారయ్య, బోడ మంజుల, ననుబోతు ఐలయ్య, తీగల సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

భువనగిరి : విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో నిర్వహించిన ఇన్వెస్ట్ చర్ సెర్మని కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌లకు బ్యాడ్జిలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డైరెక్టర్ శ్రీధర్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్, ఏఓ రవి, పీఈటీలు శ్రీకాంత్, కృష్ణకుమార్, రమేష్ పాల్గొన్నారు.

పేదల గుడిసెలు దహనం చేయడం సిగ్గుచేటు

భువనగిరిటౌన్ : పట్టణ శివారులోని 700 సర్వే నంబర్‌లో పేదలు వేసుకున్న గుడిసెలను రాత్రికి రాత్రే దహనం చేయడం సిగ్గుచేటని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. బుధవారం భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 700 సర్వే నంబర్‌లో దహనం చేసిన గుడిసెలను పరిశీలించేందుకు వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, నాగమణి, బర్ల వెంకటేష్, వల్దాసు అంజయ్య, లక్ష్మయ్య, లలిత,రాహుల్, రియాజ్, సాజిత్, దొడ్డి శంకర్, మంజుల, అరుణ, కళావతి,నరసింహ, రేణుక, సుజాత పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దేశ్‌ముఖి, పిలాయిపల్లి, జగత్‌పల్లి, పెద్దగూడెం గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ డ్రెయినేజీ పనులు, ఎస్సీ, బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పోచంపల్లి మున్సిపాలిటీలోని 5వ వార్డులో రూ.70లక్షలతో చేపట్టిన పార్కు నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, హెచ్ఎండీఏ ఏఈ వెంకన్న, పీఆర్ డీఈ దాసయ్య, ఏఈ దామోదర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తడక వెంకటేశం, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూధన్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అంజిరెడ్డి, లాలయ్య, సుర్వి వెంకటేశ్, కాసుల అంజయ్య, పక్కీరు నర్సిరెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, జక్కలి శంకర్, గుండాల రాజారాం, భూషణ్ పాల్గొన్నారు.



సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్‌తో పేదల సొంతింటి కల సాకారం



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : కాంగ్రెస్‌తో పేదల సొంతింటి కల సాకారమవుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని వెల్లంకి, సిరిపురం, కొమ్మాయిగూడెం, దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సి. లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీఓ రవూఫ్‌అలీ, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, జగన్మోహన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎండీ రెహాన్, శేఖర్‌గౌడ్, జ్యోతి, మల్లారెడ్డి, సంధ్య, పున్న రమేష్, వెంకటేశం, పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, శోభారాణి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేందుకు చొరవ చూపాలి

ఆలేరు: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేందుకు ఆర్పీలు చొరవ చూపాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరై ఇంకా పనులు మొదలుపెట్టని లబ్ధిదారులను గుర్తించి కారణాలు తెలుసుకోవాలన్నారు. పనుల ఆరంభానికి లబ్ధిదారులకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటే, వారు పొదుపు సంఘాల సభ్యులైతే కనీసం రూ.30వేల నుంచి రూ.1లక్ష వరకు ఆర్థిక సాయం అందజేసే విధంగా చొరవ చూపాలన్నారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జగన్‌మోహన్,కమ్యూనిటీ ఆర్గనైజర్ సువర్ణలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విలియమ్స్, కమిషనర్ లింగస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేందర్, ఎస్.ఇస్తారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

మోత్కూరు : ఈ నెల 14న తిరుమలగిరి మండలంలో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ అన్నారు. మండలంలోని పాటిమట్ల గ్రామంలో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు మరిపల్లి యాదయ్య, పేలపూడి మధు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, నాయకులు ఎడ్ల భగవంతు, గ్రామ శాఖల అధ్యక్షులు కొల్లు రమేష్, చిరుమర్తి బాలయ్య, పల్లెర్ల భాస్కర్, మెరుగు నర్సిరెడ్డి, మడూరు నర్సిరెడ్డి, గుండు యాదగిరి, గొట్టె మధు, బీసు నర్సయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: కలెక్టర్

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేటలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఇంగ్లిష్‌లో రైమ్స్ చెప్పడంతో అభినందించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయురాలు సుమిత్ర ఉన్నారు.

రెవెన్యూ రికార్డుల్లో తప్పులు ఉండొద్దు

మోటకొండూర్: భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తూ రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి తప్పుల్లేకుండా చూడాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మోటకొండూర్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ నాగదివ్య, డీటీ జయమ్మ, ఆర్ఐలు ఆసీఫ్, రామారావు తదితరులు ఉన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి


భూదాన్‌పోచంపల్లి : మహిళా సంఘాలను బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వీధివ్యాపారులకు కామన్ ఇంట్రస్ట్ గ్రూప్‌లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, మేనేజర్ నిర్మల, రాజేశ్, ఆదిత్య పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాలపై సమీక్ష

భువనగిరిటౌన్ : మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఇందిరా మహిళా శక్తి సంబరాలపై మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ లింగస్వామి సమీక్ష సమావేశం నిర్వహించా రు. సమీక్షలో మున్సిపల్ మేనేజర్ శారాద, మెప్మా అధికారి శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరు : ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం ఆలేరు పట్టణంలో తెలంగాణ సాంస్కృతిక కళాబృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ జగన్‌మోహన్, వార్డు అధికారులు, ఆర్పీలు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

కొలనుపాకలో ..

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆట, పాటలతో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలోఏపీఎం మీనా, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపురంలో బుధవారం ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సంస్థ పీఈఐబీ వసంత సేన, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జంగారెడ్డి డీపీఎంలు రవీందర్, ప్రభాకర్, ఏపీఎం మల్లేశం, చెంచల యాదగిరి, సీసీలు పరుశురాం,శివ కుమార్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

గుండాల : మండల కేంద్రంతో పాటు సుద్దాల, సీతారాంపురం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను, ఎరువుల నిల్వలను పరిశీలించారు. అనంతరం ఎన్ఎఫ్ఎస్ఎం పథకం కింద మంజూరైన కందులను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులు, ఏఈఓ క్రాంతి, రామ్‌సింగ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో బుధవారం ఆలేరు ఏడీఏ డి.పద్మావతి తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు కొనుగోలు చేసిన రైతులకు రశీదులు ఇవ్వాలన్నారు. యూరియా కొరత సృష్టించొద్దన్నారు. ఆమె వెంట ఏఓ వర్ధేమాన్ కీర్తి, టెక్నికల్ వ్యవసాయ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

కంది సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

జిల్లాలో కంది సాగు విస్తీర్ణాన్ని పెంచాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా మంజూరైన కంది విత్తనాలు బుధవారం పలువురు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ పద్మావతి, మండల వ్యవసాయ అధికారి వర్ధేమాన్ కీర్తి, ఏఈవోలు అశోక్, శివప్రసాద్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.